# తమ్ముడే హంతకుడు !



- కారుతో ఢీకొట్టి, వేట కొడవలితో నరికి..
- రంగారెడ్డి జిల్లాలో మహిళా కానిస్టేబుల్ హత్య
- పోలీసుల అదుపులో నిందితుడు !

02

అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 02, డిసెంబర్ 2024 | సంపుటి :02 | సంచిక :254 | పేజీలు :05

## విద్యా, వైద్యానికి ప్రాధాన్యం



- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- 7 వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలు అందజేత
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను, 28 పారామెడికల్,
- 16 నర్సింగ్ కాలేజీలు వర్చువల్‌గా ప్రారంభం

03

- పది రోజుల్లో నిశ్చితార్థం.. ఇంతలోనే ఘోరం
- హరీష్ సూసైడ్ సమయంలో మృతుడి గదిలో ఓ యువతి!




## రూం నంబర్ 107లో

# అసలేం జరిగింది..?


### కలకలంరేపిన వాజేడు ఎస్సై హరీష్ సూసైడ్
### సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య

- స్వస్థలం వెంకటేశ్వర్లపల్లిలో తీవ్ర విషాదం..
- ప్రేమ, వ్యక్తిగత వ్యవహారమే కారణమంటున్న పోలీసులు
- కుటుంబ సభ్యులు, బంధువుల అనుమానాలు..
- ఇన్‌ఫార్మర్ల నెపంతో ఇటీవల వాజేడులో ఇద్దరిని చంపిన మావోయిస్టులు
- వాజేడు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన
- చల్పాక అడవుల్లో నిన్న ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్ ..
- నిన్న విధుల నిర్వహణ.. తెల్లారేసరికి ఎస్సై ఆత్మహత్య ..

04

వరుస ఎన్‌కౌంటర్లు.. ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలు.. పోలీసులు, మావోయిస్టుల మధ్య దాడులు, ప్రతిదాడులు.. వంటి సంచలన ఘటనలకు వేదికవుతున్న ములుగు జిల్లా మరోమారు వార్తల్లో నిలిచింది. వాజేడు ఎస్సై రుద్రారుపు హరీశ్ (29) ఆత్మహత్య వ్యవహారం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట హరిత రిసార్ట్స్‌లోని రూం నంబర్ 107లో సోమవారం ఉదయం సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని సూసైడ్ చేసుకోవడం పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎస్సై ఆత్మహత్య ఉదంతంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎస్సై హరీష్ వ్యక్తిగత, ప్రేమ వ్యవహారమే సూసైడ్‌కు కారణమని పోలీసులు పేర్కొంటున్నప్పటికీ... కుటుంబ సభ్యులు, బంధువుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాజేడు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఇటీవల ఇద్దరు ఆదివాసీలను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో నరికి చంపడం, చల్పాక అడవుల్లో నిన్న ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్ అవడం, తెల్లారే సరికి ఎస్సై ఆత్మహత్య చేసుకోవడంపై సర్వత్రా చర్చ జరుగుతోంది.

– అక్షర దర్బార్, వరంగల్



# ఎన్‌కౌంటర్ బూటకం

ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల డెడ్‌బాడీలు మంగళవారం వరకు భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ బూటకమని, ఆహారంలో విషం కలిపి మావోయిస్టులను చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని పౌరహక్కుల సంఘం దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు సోమవారం విచారించింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారని, విషాహారం ఇచ్చి ముందే మావోయిస్టులను అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేశారని పౌరహక్కుల సంఘం న్యాయవాది హైకోర్టులో వాదనలు వినిపించారు. మృతదేహాలపై గాయాలున్నాయని తెలిపారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు చూపించకుండానే పోస్టుమార్టంకు తరలించారని తెలిపారు.

– అక్షరదర్బార్, వరంగల్

04

- మావోయిస్టులకు విషమిచ్చి చంపిండ్రు
- హైకోర్టును ఆశ్రయించిన పౌరహక్కుల సంఘం
- లంచ్ మోషన్ పిటిషన్ పై విచారణ
- డెడ్ బాడీలు రేపటి వరకు భద్రపరచాలని న్యాయస్థానం ఆదేశం
- తదుపరి విచారణ రేపటికి వాయిదా..
- ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు ఏటూరునాగారంలో పోస్టుమార్టం పూర్తి..
- దవాఖాన పరిసరాల్లో పోలీసుల భారీ భద్రత
- ఎన్ కౌంటర్ నేపథ్యంలో ములుగు జిల్లాలో హైటెన్షన్

# పోలీస్ శాఖలో కలకలం

- మృతదేహాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ శబరిష్
- ఆత్మహత్యకు వ్యక్తిగత కారణాలేనని వెల్లడి

04

ములుగు జిల్లా వాజేడు మండలంలో సంచలన ఘటన చోటుచేసుకుంది. వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య చేసుకున్నారు. హరీష్ ఆత్మహత్య పోలీస్ శాఖలో కలకలం రేపింది. ఆదివారం సాయంత్రం వరకు వాహన తనిఖీల్లో బిజీగా ఉన్న ఆయన విధుల్లో బిజీగా ఉన్న ఆయన పూసూరు గోదావరి సమీపాన గల రిసార్ట్ లో సోమవారం ఉదయం విగత జీవిగా మారాడు. సంఘటన స్థలాన్ని చేరుకున్న జిల్లా ఎస్పీ శబరీష్, వెంకటాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ మృతదేహాన్ని పరిశీలించారు. వ్యక్తిగత కారణాలతోనే ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు పాల్పడ్డారని జిల్లా ఎస్పీ శబరిష్, సీఐ కుమార్ తెలిపారు.

–అక్షరదర్బార్, ములుగు ప్రతినిధి

సోమవారం
02.12.2024
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

# డిప్యూటేషన్లు రద్దు

- ఎస్టేట్, సర్వే విభాగాల్లోని ముగ్గురు డిప్యూటేషన్లను రద్దు చేసిన సింగరేణి యాజమాన్యం
- భూపాలపల్లి ఏరియాలో కొనసాగుతున్న అన్యాక్రాంత భూముల సర్వే
- రూ 9.68 కోట్ల విలువైన సింగరేణి భూమి అన్యాకాంతంపై కార్మికుల్లో సర్వత్రా చర్చ
- 'అక్షరదర్బార్' కథనం ఎఫెక్ట్

అక్షరదర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి ఎస్టేట్, సర్వే విభాగాల్లో సుదీర్ఘ కాలం పాటు పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగుల డిప్యూటేషన్ ను సింగరేణి యాజమాన్యం రద్దు చేసింది. ఎస్టేట్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగుల డిప్యూటేషన్ రద్దు కావడంతో ఆ ఇద్దరు సోమవారం పూర్వ స్థానమైన భూపాలపల్లి ఏరియా లోని కేటీకే ఓసీపీ–2వ గనిలో తిరిగి విధుల్లో చేరారు. ఈ విషయాన్ని ఓ అధికారి ధ్రువీకరించారు. సర్వే విభాగంలో డిప్యూటేషన్ రద్దు అయిన ఉద్యోగి మాత్రం తన పూర్వ ఉద్యోగ స్థానమైన కేటీకే 8వ గనికి వెళ్లి విధుల్లో చేరకుండా తన డిప్యూటేషన్ రద్దు ఉత్తర్వులను రద్దు చేయించుకోవడానికి పైరవీలు చేస్తున్నట్లు తెలిసింది. సింగరేణి భూపాలపల్లి ఏరియాలో నిబంధనలకు విరుద్ధంగా సుదీర్ఘకాలం పాటు ఒకే చోట ఉద్యోగులు విధులు నిర్వహిస్తుండ టంపై 'తిష్టవేశారు' శీర్షికన నవంబర్ 26న 'అక్షరద ర్బార్' పత్రికలో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. ఈ కథనంపై స్పందించిన సింగరేణి యాజమాన్యం ముగ్గురు ఉద్యోగుల డిప్యూటేషన్ల రద్దుకు నిర్ణయం తీసుకుంది.




### - కొనసాగుతున్న సర్వే

భూపాలపల్లి ఏరియాలో విలువైన సింగరేణి భూములు అన్యాక్రాంతమైన విషయమై గత వారం రోజులుగా 'అక్షరదర్బార్' పత్రికలో వరస కథనాలు ప్రచురితమైన విషయం విధితమే. ఈ కథనాలకు స్పందించిన సింగరేణి ఉన్నతాధికారులు సమగ్ర సర్వే నిర్వహించాలని హుకుం జారీ చేశారు. ప్రస్తుతము ఈ సర్వే కొనసాగుతుంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రధాన వాణిజ్య కూడలి అయిన అంబేద్కర్ సెంటర్ నుండి ఆర్టీసీ బస్ స్టేషన్, సుభాష్ కాలనీ మీదుగా కేటీకే ఓసిపి–2 జంక్షన్ వరకు సింగరేణి రోడ్డుకు ఇరువైపులా విలువైన సింగరేణి భూమి 20 గుంటల వరకు అన్యాకాంతమైన విషయము విధితమే. అన్యాకాంతమైన 20 గుంటల భూమి విలువ బహిరంగ మార్కెట్ ధర ప్రకారం రూ.9.68 కోట్లు చేస్తుందడం గమనార్హం. ఇది కేవలం అంబేద్కర్ సెంటర్ వాణిజ్య కూడలి నుంచి కేటీకే ఓసిపి–2వ గని జంక్షన్ వరకు ఉన్న సింగరేణి రోడ్డుకు ఇరువైపులా అన్యకాంతమైన సింగరేణి భూమికి విలువ మాత్రమే ఇది. ఇంకా భూపాలపల్లి ఏరియాలో కేటీకే 5వ గని, భాస్కర్ గడ్డ సమీపంలో అదేవిధంగా కేటీకే యైటింక్లైన్ రోడ్డు సమీపంలో, మహాదేవపూర్ రోడ్డు సమీపంలో ఉన్న ఆంజనేయ స్వామి టెంపుల్ సమీపంలో తదితరచోట్ల కూడా సింగరేణి భూమి అన్యక్రాంతమైనట్లు చాలా సంవత్స రాల నుండి ఈ ఏరియాలో పనిచేస్తున్న పలువురు సీనియర్ సింగరేణి కార్మికులు చెప్తున్నారు. సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఏరియా ప్రాతినిధ్యం ఐఎన్టీయూసీ సంఘాలతో పాటు హెచ్ఎంఎస్ వంటి కార్మిక సంఘాల నాయకులు సైతం సింగరేణి భూ అక్రమణలను ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేయటం ప్రస్తుతం చర్చనీయాంశ మైంది. సమగ్ర సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన సింగరేణి భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని, అదే సమయంలో సింగరేణి భూ ఆక్రమణకు పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని, ఇదే కాకుండా భూ ఆక్రమణదారులకు వత్తాసు పలికిన సంబంధిత సింగరేణి విభాగాలలోని అవినీతి అధికా రులు సిబ్బందిపై కూడా సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు చేపట్టాలని సింగరేణి యాజమాన్యాన్ని పత్రికా ముఖంగా కోరటంపై ఆసక్తికర చర్చ నడుస్తోంది.



# తమ్ముడే హంతకుడు !

- కారుతో ఢీకొట్టి, వేట కొడవలితో నరికి..
- రంగారెడ్డి జిల్లాలో మహిళా కానిస్టేబుల్ హత్య
- పోలీసుల అదుపులో నిందితుడు !

అక్షరదర్బార్, హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలో మహిళా కానిస్టేబుల్ నాగమణి హత్యకు గురయ్యారు. రాయపోలు నుంచి ఎండ్లగూడ వెళ్లే రహదారిపై ఈ ఘటన జరిగింది. హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో నాగమణి విధులు నిర్వహిస్తున్నారు. గతంలో ఆమెకు వివాహం జరగ్గా, 10 నెలల క్రితం భర్తతో విడాకులయ్యాయి. అనంతరం నెల రోజుల క్రితం మరో వ్యక్తిని కులాంతర ప్రేమ వివాహం చేసుకు న్నారు. ఇది నచ్చని ఆమె సోదరుడు పక్కద్బందీగా ప్లాన్ చేసి, డ్యూటీకి వెళ్తుండగా కార్‌తో ఢీ కొట్టి, వేట కొడవ లితో నరికి హత్య చేశాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తు న్నారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తు న్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం.



# స్థానిక పోరులో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- ప్రతిపక్ష నాయకుల విమర్శలను తిప్పికొట్టాలి
- 10, 21 వార్డుల్లో పర్యటించిన ఎమ్మెల్యే రేవూరి

అక్షర్ దర్బార్, పరకాల : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన–ప్రజా విజయోత్సవాలను" పండుగ వాతా వరణం కల్పించేలా నిర్వహించాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి, స్టేట్ వేర్ హౌస్ కార్పొ రేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం పరకాల పట్ట ణంలోని 10, 21 వార్డులలో పర్యటన చేసి పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యా లయంలో ఆత్మకూరు, దామెర మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావే శాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలి ఏడాదిలో కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయాలతో పాటు భవి ష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల ప్రణాళికను ప్రజలకు వివరించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఫ్లెక్సీల రూపంలో గ్రామాలలో ఏర్పాటు చేయాలని, ర్యాలీలు నిర్వహించాలని కార్యకర్తలను సూచించారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం లక్ష్యంగా పనిచేయా లని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్, బీజేపీ నాయకుల విమర్శలను తిప్పి కొట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగురి బిక్షపతి, పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, ఏ ఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల పట్టణ అధ్యక్షుడు కోయడ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అ ధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, ము న్సిపల్ పాలకవర్గం, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ అభివృద్ధిపై సమీక్ష

- అధికారులకు ఎమ్మెల్యే నాయిని దిశానిర్దేశం
- మేయర్, కుడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్ హాజరు..

అక్షరదర్బార్, వరంగల్: గ్రేటర్ వరంగల్ మహా నగర అభి వృద్ధిలో భాగంగా కుడా సమావేశ మందిరంలో భద్రకాళీ చెరువు పూడికతీత, రోడ్ల వేడల్పు, పార్కింగ్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, రెండు పడకల ఇళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, కలెక్టర్ ప్రవీణ్య, నగర పాలక సంస్థ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో భద్రకాళీ చెరువు పూడిక తీత పనులు వేగవంతం చేయాలని, వచ్చే వర్షాకాలం నాటికి చెరువు నీటితో ఉండేలా పనులను కొనసాగించాలని అధికారులను ఆదే శించారు. పూడికలో వస్తున్న మట్టి వ్యవసాయ ఆధారిత రైతులకు అందించేలా చూడాలని కోరారు. చెరువు పునరుద్దరణ పనులలో నిధుల బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. నగరంలో ట్రాఫిక్ దృష్ట్యా ప్రధానంగా 5 ప్రధాన రోడ్లను విస్తరించాలని చర్చించారు. అందులో భాగంగా సీపీఓ కార్యాలయం నుంచి ఎంజీఎం రోడ్డు, హనుమాన్ దేవాలయం నుండి అలంకార్ జంక్షన్ రోడ్డు, కాంగ్రెస్ భవన్ నుంచి కేయూసీ రోడ్డు, అంబేద్కర్ జంక్షన్ నుంచి ఎన్టీఆర్ కాలనీ వరకు రోడ్డు, కాజీపేట జంక్షన్ నుంచి సోమిడి వరకు రోడ్డు విస్తరణ చేపట్టాలని అందుకు అనుగు ణమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. నగర సమగ్రాభివృద్ధి దృష్టిలో ఉంచుకుని మాస్టర్ ప్లాన్ కి అనుగు ణంగా చర్యలు ఉండాలని అధికారులను ఆదేశించారు. రూ. 9.40కోట్లతో వెజ్–నాన్ వెజ్ మార్కెట్లను అభివృద్ధి చేసిన తరుణంలో వ్యాపారం చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను సంక్రాంతి పండుగకు అందించేలా సమయత్తం కావాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



# విద్యా, వైద్యానికి ప్రాధాన్యం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- 7 వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలు అందజేత
- ఆరోగ్య ఉత్సవాలకు శ్రీకారం
- 33 ట్రాన్స్ జెండర్ క్లినిక్ లను, 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలు వర్చువల్ గా ప్రారంభం

అక్షరదర్బార్, హైదరాబాద్: తమ ప్రభుత్వ తొలి ప్రాధాన్యత విద్య, వైద్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. 7 వేల 750 మంది నర్సులకు నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఏడాదిలోపు వైద్యశాఖలో 14 వేల ఉద్యోగాల భర్తీ చేశామని చెప్పారు. దేశ చరిత్రలో ఇంత పెద్దఎత్తున వైద్య శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయలేదని అన్నారు. వైద్యశాఖ బలోపేతం అయితేనే తెలంగాణ సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందన్నారు. హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్‌లోని హెచ్ఎండీఏ గ్రౌండ్స్‌లో సోమవారం ప్రజాపాలన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆరోగ్య ఉత్సవాలకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రజాపాలన వేడుకల్లో భాగంగా 213 అంబులెన్స్‌లను ప్రారంభించారు. ఇందులో 108 కోసం 136 అంబులెన్స్‌లు, 102 కోసం 77 అంబులెన్స్‌లు ఉన్నాయి. 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్, 24 ఫుడ్ సేఫ్టీ అధికారులకు నియామకపత్రాలు అందజేశారు. అదేవిధంగా 33 ట్రాన్స్‌జెండర్ క్లినిక్‌లను, 28 పారామెడికల్, 16 నర్సింగ్ కాలేజీలు వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ సహ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# కలలు కల్లలు

- కలకలం రేపుతున్న ఎస్సైలు, కానిస్టేబుళ్ల ఆత్మహత్యలు
- మొన్న అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ సూసైడ్
- పరుగుల మందుతాగి బలవన్మరణం..
- ఉన్నతాధికారుల వేధింపులే కారణమంటూ వాంగ్మూలం
- నేడు వాజేడు ఎస్సై హరీష్ ఆత్మహత్య
- సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని మృతి..
- ఖమ్మం, మానుకోట జిల్లాల్లో ఇటీవల మరో ఇద్దరు కానిస్టేబుళ్లు సూసైడ్
- పోలీస్ శాఖలో వరుస విషాద ఘటనలు
- దు:ఖసాగరంలో బాధిత కుటుంబాలు



అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : ఎస్సైలు, కానిస్టేబుళ్ల ఆత్మహత్యలు పోలీస్‌శాఖలో కలకలం రేపుతున్నాయి. ఆరు నెలల వ్యవధిలోనే ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు, మరో ఇద్దరు కానిస్టేబుళ్లు సూసైడ్ చేసుకోవడం డిపార్ట్‌మెంట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఉన్నతాధికారుల వేధింపులు, కుటుంబ, వ్యక్తిగత వ్యవహారాలు.. కారణమేదైనా ఎంతో గొప్ప భవిష్యత్ ఉన్న అధికారులు అర్ధాంతరంగా తనువు చాలించడం కుటుంబాల్లో తీరని దుఖాన్ని నింపుతోంది. గత జూలైలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్కపేటకు చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కలుపు మందుతాగి అక్టోబర్‌లో ఖమ్మం జిల్లా ఏన్కూరుకు చెందిన సివిల్ కానిస్టేబుల్ భూక్యా సాగర్, అదే నెలలో మానుకోటలో ఏఆర్ కానిస్టేబుల్ గన్‌తో కాల్చుకొని బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇక తాజాగా ములుగు జిల్లా వాజేడు ఎస్సై హరీష్ సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని చనిపోవడం పోలీస్ వర్గాల్లో విషాదం మిగిల్చింది.

## కలుపు మందు తాగి కానిస్టేబుల్ మృతి

ఖమ్మం జిల్లా ఏన్కూరుకు చెందిన భూక్యా సాగర్ (34) 2013 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. 10 నెలల క్రితం వరకు భద్రాద్రి జిల్లా బూర్గంపహాడ్ పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేశాడు. ఆ సమయంలో బూర్గంపహాడ్ స్టేషన్‌లో గంజాయి మాయమైన ఘటనలో సాగర్‌కు సంబంధం ఉందంటూ అప్పటి పోలీసులు కేసు పెట్టడంతో జైలుకు వెళ్లాడు. ఆ సమయంలో పోలీసు ఉన్నతాధికారులు సాగర్‌ను సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో దసరా రోజున స్వగామమైన ఏన్కూరులో కలుపు మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు సికింద్రాబాద్‌లో ఓ ప్రముఖ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా గత అక్టోబర్ 13న మృతిచెందాడు.

## గన్ తో కాల్చుకుని శ్రీనివాస్ బలవన్మరణం

మహబూబాబాద్ కలెక్టరేట్‌లోని ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద అక్టోబర్ 13న హెడ్‌కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లా కేంద్రంలోని గోపాల్‌రావునగర్ కాలనీలో నివాసముంటున్న హెడ్‌కానిస్టేబుల్ (ఏఆర్) గుడిబోయిన శ్రీనివాస్ (59)కు 1990లో ఏఆర్ కానిస్టేబుల్‌గా ఉద్యోగం వచ్చింది. 2016 మహబూబాబాద్ నూతన జిల్లాగా ఏర్పడిన తర్వాత నుంచి ఎస్పీ కార్యాలయంలోనే విధులు నిర్వర్తిస్తున్నాడు. 2018లో ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందాడు. అనంతరం కలెక్టరేట్‌లో ఉన్న ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద బందోబస్తు డ్యూటీ చేస్తున్నాడు. ఇతని భార్య పదేళ్లగా విడిపోయి ఉంటున్నది. ఇతడు తల్లితోనే ఉంటుండగా, భార్యతో తరచూ తగాదాలతో మనస్తాపం చెంది తన వద్ద ఉన్న ఎస్ఎల్ఆర్ గన్‌తో కాల్చుకుని మృతిచెందాడు.

## అశ్వారావుపేట ఎస్సై శ్రీనివాస్ సూసైడ్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ సూసైడ్ అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారుల వేధింపులు భరించలేక గత జూన్ 30న పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నం చేశారు. సరిగ్గా వారం రోజులపాటు చికిత్స పొందుతూ చివరికి జూలై 7న మృత్యువాతపడ్డారు. చావుకు కారణాలపై అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ తన ఫోన్ లోనే ఆధారాలను ఉంచారు. ఉన్నతాధికారులు వేధింపులు, సహచర సిబ్బంది అవమానాలు తట్టుకోలేకే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని వెల్లడించారు. ఎస్సై శ్రీనివాస్ సెల్‌ఫోన్లో నమోదైన వాంగ్మూలం ఆధారంగా విచారణ చేపట్టిన పోలీసు ఉన్నతాధికారులు ఎస్సై ఆత్మహత్యకు కారణం సీఐ జితేందర్ రెడ్డిగా తేల్చారు. దీంతో సీఐను ఐజీ కార్యాలయానికి అటాచ్ చేయడంతోపాటు అతనిపై అట్రాసిటీ కేసు సైతం నమోదు చేశారు. అలాగే అశ్వారావుపేట పోలీస్ స్టేషన్లో పని చేస్తున్న నలుగురు కానిస్టేబుళ్లను సైతం జిల్లా ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేస్తూ వారిపై కూడా అట్రాసిటీ కేసు నమోదు చేశారు.

## సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని వాజేడు ఎస్సై హరీష్ సూసైడ్

ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య కుటుంబంలో తీరని దుఖం మిగిల్చింది. నిన్న విధులు ముగించుకొని రాత్రికి బస చేసేందుకు ఏటూరు నాగారం మండలం ముళ్లకట్ట పరిధిలోని హరిత రిసార్ట్‌కు వెళ్లాడు. సోమవారం ఉదయం 6 గంటలకు డ్రైవర్‌కు కాల్‌చేసి తనను పికప్ చేసుకోవాలని ఎస్సై హరీష్ చెప్పాడు. డ్రైవర్ వచ్చే సరికి తుపాకీతో కాల్చుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న ఎస్సై హరీష్ది జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామం. హరీష్‌కు ఇద్దరు అన్నలు.. ఓ సోదరి ఉన్నారు. అన్న రుద్రారపు కుమార్ అస్సాం సీఐఎస్ఎఫ్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్నాడు. 2020 బ్యాచ్‌కు చెందిన హరీష్‌కు ఇంట్లో పెండ్లి సంబంధాలు చూస్తున్నారు. పది రోజుల్లో నిశ్చితార్థం జరగనున్నట్లు తెలుస్తోంది. అయితే.. హరీష్ వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని, సూసైడ్‌కు పాల్పడిన సమయంలో ఆమె పక్కనే ఉన్నట్లు తెలుస్తోంది. అమ్మాయితో హరీష్ గొడవ పడ్డాడని, తనను వదిలేయాలని రిక్వెస్ట్ చేశాడని, ఆమె ససేమిరా అనడంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు పేర్కొంటున్నారు. ఇంతకీ ఆ యువతి ఎవరు..? వీరి మధ్య గొడవేంటి..? ఇది ఎంత వరకు నిజమనేది తెలియాల్సి ఉంది.

# జాతీయస్థాయి హాకీ పోటీలకు మైనార్టీ విద్యార్థి

అక్షర దర్బార్,తొర్రూరు : జాతీయస్థాయి హాకీ అండర్-14 ఇయర్స్ బాలికల విభాగంలో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి విద్యార్థిని బి.నందిని ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.వనజ అన్నారు. గత నెల 29 నుండి ఈనెల 01 తేదీ వరకు హుస్నాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో తమ పాఠశాల విద్యార్థి జాతీయస్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచి మధ్యప్రదేశ్ లోని భూపాల్ లో జరిగే జాతీయస్థాయి హాకీ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున ఆడబోయే జట్టుకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయికి ఎంపికైన నందిని, పిఈటి అల్వాల కళ్యాణి లను అభినందించారు.

# రేగొండలో బోర్ వెల్ కార్యాలయం ప్రారంభం

అక్షర దర్బార్,రేగొండ: మండల కేంద్రంలో శ్రీ సాయి వెంకటేశ్వర బోర్ వెల్ కార్యాలయాన్ని సోమవారం బోర్ వెల్ ప్రొప్రైటర్ లు కట్ల మధుసూదన్ రెడ్డి, గంగదారి తిరుపతి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో అన్ని రకాల నీటి బోర్లు వేయడానికి తాము 24 గంటల సదుపాయం కల్పిస్తున్నామని అవసరమైన వినియోగదారులు తమ కార్యాలయాన్ని సంప్రదించవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, బుగులోని జాతర చైర్మన్ రౌంటాల వెంకటస్వామి,నాయకులు లాంచాని దేవేందర్,మచ్చిక తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న నిర్వాహకులు

# కొయ్యూర్ లో వాహనాల తనిఖీ

అక్షర దర్బార్, మల్హర్ : మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారిపై కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాటారం, మంథని వైపు వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే వారి వద్ద నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. చల్వాక అడవుల్లో ఎన్‌కౌంటర్ నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు ముమ్మరంగా తనిఖీ నిర్వహిస్తున్నారు. ప్రతీ వాహనాన్ని సోదాలు చేసిన పోలీసులు అందులోని ప్రయాణికులను ప్రశ్నించడంతో పాటు అనుమానితుల వివరాలను సేకరించారు.



వాహన పత్రాలను పరిశీలిస్తున్న ఎస్సై వడ్లకొండ నరేష్

## రూం నంబర్ 107లో

# అసలేం జరిగింది..?

- కలకలంరేపిన వాజేడు ఎస్సై హరీష్ సూసైడ్
- సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని ఆత్మహత్య
- పది రోజుల్లో నిశ్చితార్థం.. ఇంతలోనే ఘోరం
- హరీష్ సూసైడ్ సమయంలో మృతుడి గదిలో ఓ యువతి!
- స్వస్థలం వెంకటేశ్వర్లపల్లిలో తీవ్ర విషాదం..
- ప్రేమ, వ్యక్తిగత వ్యవహారమే కారణమంటున్న పోలీసులు
- కుటుంబ సభ్యులు, బంధువుల అనుమానాలు..
- ఇన్‌ఫార్మర్ల నెపంతో ఇటీవల వాజేడులో ఇద్దరిని చంపిన మావోయిస్టులు
- వాజేడు పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోనే ఘటన
- చల్పాక అడవుల్లో నిన్న ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్ ..
- నిన్న విధుల నిర్వహణ.. తెల్లారేసరికి ఎస్సై ఆత్మహత్య ..



అక్షరదర్బార్, వరంగల్: వరుస ఎన్‌కౌంటర్లు.. ఇన్‌ఫార్మర్ల నెపంతో హత్యలు.. పోలీసులు, మావోయిస్టుల మధ్య దాడులు, ప్రతిదాడులు.. వంటి సంచలన ఘటనలకు వేదికవుతున్న ములుగు జిల్లా మరోమారు వార్తల్లో నిలిచింది. వాజేడు ఎస్సై రుద్రారుపు హరీష్ (29) ఆత్మహత్య వ్యవహారం డిపార్ట్‌మెంట్‌లో కలకలం రేపుతోంది. ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట హరిత రిసార్ట్స్‌లోని రూం నంబర్ 107లో సోమవారం ఉదయం సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకొని సూసైడ్ చేసుకోవడం పోలీస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఎస్సై ఆత్మహత్య ఉదంతంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎస్సై హరీష్ వ్యక్తిగత, ప్రేమ వ్యవహారమే సూసైడ్‌కు కారణమని పోలీసులు పేర్కొంటున్న ప్పటికీ... కుటుంబ సభ్యులు, బంధువుల నుంచి అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాజేడు పీఎస్ కు కూతవేటు దూరంలో ఇటీవల ఇద్దరు ఆదివాసీలను మావోయిస్టులు ఇన్‌ఫార్మర్ నెపంతో నరికి చంపడం, చల్పాక అడవుల్లో నిన్న ఏడుగురు మావోయిస్టులు ఎన్‌కౌంటర్ అవడం, తెల్లారే సరికి ఎస్సై ఆత్మహత్య చేసుకోవడంపై సర్వత్రా చర్చనీయాంశమైంది.

### ఆ యువతి ఎవరు..?

పీఎల్జీఏ వారోత్సవాల నేపథ్యంలో ములుగు జిల్లా పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. ఈ క్రమంలోనే వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ నిన్న విధులు ముగించుకొని రాత్రికి బస చేసేందుకు ఏటూరునాగారం మండలం ముళ్లకట్ట పరిధిలోని హరిత రీసార్ట్స్‌కు వెళ్లాడు. సోమవారం ఉదయం 6 గంటలకు డ్రైవర్‌కు కాల్‌చేసి తనను పికప్ చేసుకోవాలని ఎస్సై హరీష్ చెప్పాడు. డ్రైవర్ వచ్చే సరికి తుపాకీతో కాల్చుకున్నాడు. ఆత్మహత్య చేసుకున్న ఎస్సై హరీష్‌ది జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం వెంకటేశ్వర్లపల్లి గ్రామం. హరీష్‌కు ఇద్దరు సోదరులు.. ఓ సోదరి ఉన్నారు. అన్న రుద్రారపు కుమార్ అస్సాం సీఐఎస్ఎఫ్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్నాడు. 2020 బ్యాచ్‌కు చెందిన హరీష్‌కు ఇంట్లో పెండ్లి సంబంధాలు చూస్తున్నారు. పది రోజుల్లో నిశ్చితార్థం జరగనున్నట్లు తెలుస్తోంది. అయితే.. హరీష్ వేరే అమ్మాయిని ప్రేమిస్తున్నాడని, సూసైడ్‌కు పాల్పడిన సమయంలో ఆమె పక్కనే ఉన్నట్లు తెలుస్తోంది. అమ్మాయితో హరీష్ గొడవ పడ్డాడని, తనను వదిలేయాలని రిక్వెస్ట్ చేశాడని, ఆమె ససేమిరా అనడంతో మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని పోలీసులు పేర్కొంటున్నారు. ఇంతకీ ఆ యువతి ఎవరు..? వీరి మధ్య గొడవేంటి..? ఇది ఎంత వరకు నిజమనేది తెలియాల్సి ఉంది.

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ..

వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ ఆత్మహత్య విషయం తెలిసిన వెంటనే ములుగు ఎస్పీ శబరీష్ హరిత రిసార్ట్స్ కు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఘటన జరిగిన రూం నంబర్ 107లో ఫోరెన్సిక్ నిపుణులు ఆధారాలు సేకరించారు. వ్యక్తిగత కారణాలే ఎస్సై ఆత్మహత్యకు కారణమని, ఘటనపై లోతుగా విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం మరిన్ని వివరాలు తెలియజేస్తామని ఎస్పీ చెప్పారు. అదేవిధంగా వ్యక్తిగత కారణాలతోనే ఎస్సై ఆత్మహత్యకు పాల్పడినట్టు వెంకటాపురం సీఐ బండారు కుమార్ వెల్‌డించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని చల్పాక–ఐలాపురం అడవుల్లో ఆదివారం జరిగిన ఎన్ కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు హతమవడం.. ఇవాళ ఏటూరునాగారం దవాఖానలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించడం.. ఈక్రమంలోనే అదే పోలీస్ స్టేషన్ పరిధిలో వాజేడు ఎస్సై షరీష్ సూసైడ్ చేసుకోవడంతో జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

## ఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శబరీష్

అక్షరదర్బార్, ములుగు ప్రతినిధి: ములుగు జిల్లా వాజేడు ఎస్సై రుద్రారపు హరీష్ తన సర్వీస్ రివాల్వర్ తో కాల్చుకొని బలవన్మరణం చెందాడు. ఘటనా స్థలానికి ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, వెంకటాపురం సీఐ బండారి కుమార్ చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. హరీష్ ఆత్మహత్యకు పాల్పడిన గదిని పరిశీలించి పొరెన్సిక్ నిపుణులతో ఆధారాలను సేకరించారు. వ్యక్తిగత కారణాలతోనే ఎస్ఐ హరీష్ ఆత్మహత్యకు పాల్పడ్డారని జిల్లా ఎస్పీ శబరిష్,సీఐ కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసుకొని ప్రత్యేక అధికారిని విచారణ అధికారిగా నియమించి ఆత్మహత్యకు గల కారణాలను సేకరిస్తామని అన్నారు. పోస్టుమార్టం నిమిత్తం ఎస్సై మృతదేహాన్ని ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మరోవైపు ఎస్సై ఆత్మహత్య చేసుకున్న గది ముందు ఆయన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

## ఎన్‌కౌంటర్

# బూటకం

- మావోయిస్టులకు విషమిచ్చి చంపిండ్రు
- హైకోర్టును ఆశ్రయించిన పౌరహక్కుల సంఘం
- లంచ్ మోషన్ పిటిషన్‌పై విచారణ
- డెడ్‌బాడీలు రేపటి వరకు భద్రపరచాలని న్యాయస్థానం ఆదేశం
- తదుపరి విచారణ రేపటికి వాయిదా..
- ఏడుగురు మావోయిస్టుల మృతదేహాలకు ఏటూరునాగారంలో పోస్టుమార్టం పూర్తి..
- దవాఖాన పరిసరాల్లో పోలీసుల భారీ భద్రత
- ములుగు జిల్లాలో హైటెన్షన్..

అక్షరదర్బార్, వరంగల్: ములుగు జిల్లాలో ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టుల డెడ్‌బాడీలు మంగళవారం వరకు భద్రపరచాలని హైకోర్టు ఆదేశించింది. ఏటూరునాగారం ఎన్‌కౌంటర్ బూటకమని, ఆహారంలో విషం కలిపి మావోయిస్టులను చిత్రహింసలకు గురి చేసి కాల్చి చంపారని పౌరహక్కుల సంఘం దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను హైకోర్టు సోమవారం విచారించింది. నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు వ్యవహరించారని, విషాహారం ఇచ్చి ముందే మావోయిస్టులను అదుపులోకి తీసుకొని చిత్రహింసలకు గురి చేశారని పౌర హక్కుల సంఘం న్యాయవాది హైకోర్టులో వానదలు వినిపించారు. మృతదేహాలపై గాయాలు న్నాయని తెలిపారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు చూపించకుండానే పోస్టుమార్టంకు తరలించారని తెలిపారు.

### వీడియో చిత్రీకరణ..

అడవిలో పోలీసుల భద్రత నేపథ్యంలోనే మృతదేహాలను వెంటనే ఏటూరునాగారం హాస్పిటల్‌కు తరలించాల్సి వచ్చిందని ప్రభుత్వం తరపు న్యాయవాది నివేదించారు. కాకతీయ మెడికల్ కాలేజీ మెడికల్ ఎక్స్‌పర్టులతో పోస్ట్‌మార్టం నిర్వహించామని, ఈ మొత్తం ప్రక్రియను వీడియో తీశామని తెలిపారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్టు మంగళవారం వరకు మావోయిస్టుల డెడ్‌బాడీలు భద్రపరచాలని ఆదేశిస్తూ తదుపరి విచారణను రేపటికి వాయిదా వేశారు. మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు చూపించాలని పోలీసులను ఆదేశించింది. ఏటూరు నాగారం మండలం చెల్పాక, ఐలాపూర్ అడవుల్లో ఆదివారం తెల్ల వారుజామున జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. వారిలో ఒక మహిళ కూడా ఉన్నారు. మృతుల్లో నర్సంపేట – ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి కుర్సం మంగు అలియాస్ భద్రు, ఏటూరునాగారం – మహాదేవ్‌పూర్ డివిజన్ కమిటీ కార్యదర్శి ఈగోలపు మల్లయ్య అలియాస్ మధుతోపాటు ఐదుగురు ఉన్న విషయం విధితమే.

### రెండు జిల్లాల్లో అలర్ట్..

ములుగు ఏజన్సీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. ఒకవైపు మావోయిస్టుల ఎన్‌కౌంటర్.. మరోవైపు సోమవారం నుంచి మావోయిస్టుల పీఎల్‌జీఏ వారోత్సవాలు ప్రారంభమవడంతో పోలీసులు అప్రమత్తం అయ్యారు. భారీ ఎన్ కౌంటర్‌తో ములుగు, మహబూబాబాద్ జిల్లాల పోలీసులు అలర్ట్ అయ్యారు. ఎన్ కౌంటర్ లో ఏడుగురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మరికొందరు తప్పించుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తంచేస్తున్నారు. ఈమేరకు ములుగు జిల్లాతోపాటు మహబూబాబాద్ జిల్లాల అటవీ ప్రాంతంలోని కొత్తగూడ, గంగారం మండలాల్లో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు. జిల్లా పోలీసులతో పాటు గ్రే హౌండ్స్, యాంటీ నక్సల్స్ టీమ్ సిబ్బంది అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహిస్తున్నారు. అంతేగాకుండా ప్రధాన రహదారులపై వాహనాల తనిఖీ చేపడుతున్నారు. అనుమానాస్పద వాహనాలు, వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. దీంతో ములుగు, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు మండలాల్లో హై అలర్ట్ వాతావరణం కనిపిస్తోంది.

## తెలంగాణ ఉద్యమకారుడికి నాగూర్ల నివాళి..

అక్షర దర్బార్, పరకాల : తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, రేగొండ మండలం పోచంపల్లి గ్రామానికి చెందిన మడికంటి మహేందర్ మృతి చెందారు. విషయం తెలియగానే హుటాహుటిన గ్రామానికి వచ్చిన తెలంగాణ రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు మహేందర్



మృతదేహం వద్ద కన్నీటి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## జేపీ నడ్డాకు రామన్న బర్త్ డే విషెష్

అక్షర దర్బార్, పరకాల : బీజేపీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి జేపీ నడ్డాకు హనుమకొండ జిల్లా బిజెపి కార్యదర్శి ఎర్రం రామన్న జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎర్రం రామన్న మాట్లాడుతూ దేశ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, దేశాభివృద్ధిలో తనదంటూ ముద్ర వేస్తున్న ప్రధాని నరేంద్ర



మోడీతో ముందుకు వెళ్తున్న జేపీ నడ్డా ఇలాంటి ఎన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కోరారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ మల్లయ్య

## మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ లో ఎంజేపీటీ విద్యార్థుల ప్రతిభ

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ మాథ్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ లో గిర్ని బావి మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి మండల స్థాయి లో మొదటి స్థానంలో, ద్వితీయ స్థానంలో బహుమతులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఓదెల మల్లయ్య సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాలకు చెందిన తమ విద్యార్థులు టి రామ్ చరణ్ ప్రథమ స్థానంలో, అభినయ సందేశ్ ద్వితీయ స్థానంలో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.



మాట్లాడుతున్న ఎంపీడీవో లెక్కల అరుంధతి

## 'సీఎం కప్' కోసం పేర్లు నమోదు చేసుకోవాలి

**ఎంపీడీవో లెక్కల అరుంధతి**

అక్షర దర్బార్, దుగ్గొండి : తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో లెక్కల అరుంధతి కోరారు. సోమవారం దుగ్గొండి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అరుంధతి మాట్లాడుతూ.. ఈనెల 5లోపు క్రీడాకారుల జాబితా సంబంధించిన ప్రొఫార్మా మండల పరిషత్ కార్యాలయంలో ఇవ్వాలని కోరారు. ఇందులో మూడు రకాల క్రీడలు కబడ్డీ, వాలీబాల్, కోకో ఆటలు నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, డీటీ ఉమారాణి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# వైభవంగా మహా పడిపూజ..

**అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన ఆలయ ప్రాంగణం**

అక్షర దర్బార్, పరకాల : పరకాల హరిహర పుత్ర అయ్యప్ప క్షేత్రంలో మహా పడిపూజ సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్దకోడెపాక గ్రామానికి చెందిన సూర్యదేవర వీరన్న ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, గురుస్వామి మాణిక్యం బాబురావు ప్రత్యేక పూజలు చేశారు. మహాపడిపూజకు అయ్యప్ప మాలధారులు భారీగా తరలివచ్చి పడిపూజలో పాల్గొన్నారు. స్వామియే శరణమయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. పూజ అనంతరం స్వాములకు మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ దేశపతి, ఆలయ గురుస్వాములు ఎల్లంకి



పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

రవీందర్, దంచనాల రాజు, బెజ్జంకి పూర్ణ చారి, కానుగుల గోపీనాథ్, సిరంగి సతీష్ కుమార్, చట్ల రజినీకాంత్, పేగడ సంపత్, కుక్కల విజయ్ కుమార్, ఏండిగా శ్రీనివాస్, మోటం భద్రయ్య, పొనుగోటి అఖిల్, సీపీ యుగేంద్ర చారి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : ప్రజలు వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా 18 మంది బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్యలను పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసుల సేవల్ని వినియోగించుకో



బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ కిరణ్ ఖరే

వాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు అలసత్వం వహించొద్దని ఎస్పీ పేర్కొన్నారు.

## రియాజ్ అహ్మద్ అరెస్టును ఖండిస్తున్నాం..

**హెచ్ఎంఎస్ నేత సుదర్శన్ గౌడ్**

అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : హెచ్ఎంఎస్ యూనియన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జెపిసిసి మెంబర్ రియాజ్ హైమద్ ను గోదావరిఖనిలో పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు భూపాల్ పల్లి ఏరియా హెచ్ఎంఎస్ నేత సుదర్శన్ గౌడ్, తెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామెర గట్టయ్య, ఏరియా ఉపాధ్యక్షులు దాసరి జనార్దన్ ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## పద్మశాలి సంఘంలో నియామకాలు

అక్షరదర్బార్, హనుమకొండ: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గంలోకి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి పలువురికి చోటు కల్పించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వల్లకటి రాజ్ కుమార్ సోమవారం ప్రకటించారు. సంఘం అడ్వైజర్ గా బాల్నే సర్వేశం, అధికార ప్రతినిధులుగా కందగట్ల నరహరి, నామాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా రుద్ర ఓం ప్రకాష్, పెద్దూరి సంజీవ రావు, రాష్ట్ర కార్యదర్శులుగా కుచన శ్రీనివాస్ రావు, మర్త సారంగపాణి, సంయుక్త కార్యదర్శిగా గడ్డం రాజేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా శ్రీరాముల శంకరయ్య, కోదాటి కృష్ణ మోహన్ ను నియమితులయ్యారు.




వేడుకల్లో పాల్గొన్న ఎన్సీసీ కేడెట్లు

# కాలుష్యం కోరల్లో జనజీవనం

**బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్**

అక్షర దర్బార్, నర్సంపేట : కాలుష్యం కోరల్లో జనజీవనం స్తంభించిపోతోందని, కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పెరుమాండ్ల రాజేంద్ర ప్రసాద్ అన్నారు. సోమవారం బాలాజీ టెక్నో స్కూల్లో జాతీయ వాతావరణ కాలుష్య నివారణ దినోత్సవం వేడుకలను నిర్వహించారు. పాఠశాల ఎన్సీసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో పారిశ్రామికీకరణ కారణంగా, వాహనాల వినియోగం ఎక్కువ కావడం వల్ల వాతావరణంలో విపరీత మైన కాలుష్యం ఏర్పడిందని ఆన్నారు. కాలుష్యాన్ని నివారించడం మనందరి బాధ్యతగా భావించాలన్నారు. కార్యక్రమంలో ఎన్.సి.సి థర్డ్ ఆఫీసర్ ఎండీ రియాజుద్దీన్, యాకూబ్ రెడ్డి, ప్రదీప్, క్రాంతి కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలి

**భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి**



అక్షర దర్బార్ జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : సింగరేణి ఉద్యోగులందరూ రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి చేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు సోమవారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ నెలలో ఏరియాలో 4.41 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సంస్థ నిర్దేశిత లక్ష్యానికి గాను 3.80(86 శాతం) లక్షల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఏరియాలో బొగ్గు రవాణా 4.41 లక్షల టన్నుల సంస్థ నిర్దేశిత లక్ష్యానికి గాను,2.70 లక్షల టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగిందన్నారు. కారుణ్య నియమకాలు వెంటనే ఇచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరిస్తున్నామని జీఎం రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కందగట్ల నరహరి



అక్షర దర్బార్ సంగెం : తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధిగా వరంగల్ జిల్లా సంగెం మండల కేంద్రానికి చెందిన కందగట్ల నరహరిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజు కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన అధికార ప్రతినిధి కందగట్ల నరహరి మాట్లాడుతూ.. పద్మశాలీల అభ్యున్నతికి పాటుపడుతానని, వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన అఖిల భారత పద్మశాలీ సంఘం మాజీ అధ్యక్షులు ఈగ మల్లేశం, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సంఘం వరంగల్ జిల్లా కన్వీనర్ బల్నే శరత్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్**

అక్షర దర్బార్, దుగ్గొండి : హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బొట్ల నరేష్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గురుకుల పాఠశాల్లో పాత సన్నబియ్యంతో భోజనాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘాల నాయకులు వినయ్, హమ్మద్ భాషా, ప్రశాంత్, భూషన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్ కు వినతిపత్రం ఇస్తున్న బొట్ల నరేష్